- జార్ఖండ్‌లో బలపరీక్ష నెగ్గిన చంపయీ సోరేన్
- మూసివేత అంచున కాంగ్రెస్ దుకాణం: మోదీ
- నేటినుంచి మార్కెట్లోకి 'భారత్ రైస్'
- దేశంలో తొలి హైపర్‌లూప్ టన్నెల్ టెస్ట్ సక్సెస్
- పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై అంబానీ నజర్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




టైఫాయిడ్‌పై బ్రహ్మాస్త్రం

**సమర్థంగా పనిచేస్తున్న భారత్ బయోటెక్ టీకా**

**నాలుగేండ్లపాటు రక్షణ**

**క్లినికల్ ట్రయల్స్‌లో పాజిటివ్ ఫలితాలు**

> 7


మంగళవారం TUESDAY 6.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 242 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి


మంగళవారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 6-13. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: ఏకాదశి సాయంత్రం 4-08 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ ఉదయం 7-35 వరకు, తదుపరి మూల. వర్జ్యం: తెల్లవారుజామున 4-56 నుంచి మర్నాడు ఉదయం 6-28 వరకు. రాహుకాలం: పగలు 3-21 నుంచి సాయంత్రం 4-46 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-04 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-14 నుంచి రాత్రి 12-04 వరకు. అమృతకాలం: రాత్రి 12-41 నుంచి రాత్రి 1-52 వరకు. ధనిష్ట కార్తె రాత్రి 1-43 గంటలకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- 'కృష్ణా'ర్పణంపై జనాగ్రహం



కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించి తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం పలు జిల్లాల్లో ఆందోళనలు జరిగాయి. మిర్యాలగూడ పట్టణంలోని నందిపహాడ్ జంక్షన్‌లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు.

- దుర్భాషపై నిరసనాగ్ని



తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. పలు జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. సోమవారం రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

# ఝూటాకోర్ సీఎం

## కేఆర్‌ఎంబీ భేటీలో సంతకాలు.. అప్పగించలేదని అబద్ధాలు

## ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకోండి.. రేవంత్‌పై హరీశ్ ఫైర్

- అబద్ధాల పునాదులపై ప్రభుత్వాన్ని నడపొద్దు
- కేఆర్‌ఎంబీతో తొలి సమావేశంలోనే కృష్ణా ప్రాజెక్టులు ధారాదత్తం చేసిన కాంగ్రెస్ సర్కార్
- నెలలోగా 15 ఔట్‌లెట్స్ అప్పగిస్తామని ఒప్పుకోలు
- పత్రికల్లో వార్తలొచ్చినా.. అప్పుడు ఖండించలేదేం?
- మేం ప్రెస్‌మీట్ పెట్టి నిలదీస్తే.. మేల్కొని ఢిల్లీకి లేఖ
- కేసీఆర్ సర్కారు పదేండ్లలో కేంద్రానికి ఇవ్వలేదు.. రెండు నెలల్లోనే ప్రాజెక్టుల్ని మీరెలా అప్పజెప్పారు?
- చేసిన తప్పు కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని తప్పులు
- పునర్విభజన చట్టాన్ని చేసిందే కాంగ్రెస్ సర్కార్
- అది వదిలేసి.. కేసీఆర్‌పై నోరుపారేసుకుంటరా?
- నీటిహక్కు కోసం పేగులు తెగేదాకా కొట్లాడినం
- పదవుల కోసం పెదవులు మూసుకున్నది మీరే
- ఇకనైనా చేసిన తప్పును ఓపెన్‌గా ఒప్పుకోండి
- తెలంగాణ జల ప్రయోజనాలను కాపాడండి
- సీఎం రేవంత్‌కు మాజీమంత్రి హరీశ్ ప్రతి సవాల్
- కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై తీవ్రస్థాయిలో ధ్వజం

### అసెంబ్లీలో చర్చకైనా, ఢిల్లీ వచ్చేందుకైనా మేం రెడీ



- విషయం లేకుండా విషం చిమ్మితే నడవదు
- బూతులతో బుల్డోజ్ చేస్తామంటే కుదరదు
- ఉమ్మడి పాలన అంత బాగుంటే.. తెలంగాణ ఉద్యమం ఎందుకు మొదలైంది?
- పోతిరెడ్డిపాడుకు నిరసనగానే ఆనాడు మేం పదవులకు రాజీనామా చేసినం
- మేం పేగులు తెగేదాకా కొట్లాడుతుంటే.. ఉత్తమ్ పులిచింతల పనిలో బిజీగా ఉన్నడు
- మా పార్టీ పుట్టిందే తెలంగాణ సాధనకోసం.. బీఆర్‌ఎస్ ఉన్నదే తెలంగాణ హక్కుల కోసం
- కాంగ్రెస్ ఫెయిల్ కావాలని కోరుకోవట్లేదు రాష్ట్రానికి మేలు జరగాలని కోరుకుంటున్నం

*- మీడియా సమావేశంలో హరీశ్*

*జైరాం రమేశ్, చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ పర్యవేక్షణలో కాంగ్రెస్ విభజన బిల్లును రూపొందించింది. ఇది రేవంత్‌కు తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే అనాడు ఆయన తెలంగాణ ఉద్యమంలో లేడు. కాంగ్రెస్‌లో అంతకంటే లేడు. రెండుకండ్ల సిద్ధాంతంతో ఢిల్లీలో చంద్రబాబు చేపట్టిన ఆమరణ దీక్షలో ఉన్నాడు. అందువల్ల బిల్లు ఎవరు తయారు చేశారో, ఎవరు ప్రవేశపెట్టారో ఆయనకు తెల్వదు.*

*-మాజీ మంత్రి హరీశ్‌రావు*

> 2

### నీళ్లకోసం ఉరికిస్తం

**కాంగ్రెసోళ్లు చంద్రబాబు బూట్లు నాకేటోళ్లు**

**అందుకే కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత**

**కాంగ్రెస్‌పై మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి ధ్వజం**

> 3



### ప్రాజెక్టుల పరాధీనంపై

# పోరుబాట

- కేఆర్‌ఎంబీకి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై ఉద్యమ కార్యాచరణ
- ఈ నెల రెండోవారంలో నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ
- నేడు తెలంగాణ భవన్‌కు కేసీఆర్
- ఐదు ఉమ్మడి జిల్లాల నాయకులతో బీఆర్‌ఎస్ అధినేత సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): కృష్ణా ప్రాజెక్టులను కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ)కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ భారీ ఉద్యమం చేపట్టబోతున్నది. బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్‌రావు మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తొలిసారిగా తెలంగాణ భవన్‌కు వస్తున్న ఆయన, ప్రాజెక్టుల పరాధీనంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టనున్నట్టు తెలిసింది. కేఆర్‌ఎంబీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం, తెలంగాణ ప్రయోజనాల పట్ల ఆ పార్టీ చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకపోయే విధంగా ఉద్యమ కార్యాచరణను > 5వ పేజీలో

### కేసీఆర్‌ను తిరగనివ్వం

**అన్యాయం చేసి మీటింగ్ ఎలా పెడతారు?**

**కేసీఆర్‌కు ఏదైనా జరిగితే మా బాధ్యత కాదు**

**హరీశ్‌రావు జైలుకు పోక తప్పదు**

**నల్లగొండలో బీఆర్‌ఎస్‌కు డిపాజిట్ రాదు**

**మీడియా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి**

నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): కృష్ణా ప్రాజెక్టులను కేసీఆరే కేఆర్‌ఎంబీకి అప్పగించారని, దానిపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని ఆర్ అండ్‌బీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ దక్షిణ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే నల్లగొండకు రావాలని పేర్కొన్నారు. లేకుంటే నల్లగొండ ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు. నల్లగొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దక్షిణ తెలంగాణకు అన్యాయం చేసిన కేసీఆర్ నల్లగొండకు వచ్చి మీటింగ్ ఎలా పెడతారని ప్రశ్నించారు. ఏదైనా > 5వ పేజీలో

### నల్లగొండపై పోలీసు చట్టం!

**ప్రాజెక్టుల అప్పగింతపై కాంగ్రెస్ కుప్పిగంతులు**

**నల్లగొండలో భారీసభకు బీఆర్‌ఎస్ యోచన**

**కాంగ్రెస్ సర్కారులో మొదలైన అలజడి**

**సభను అడ్డుకునేందుకు 30, 30(ఏ) యాక్ట్**

**బస్సులు ఇవ్వొద్దని ఆర్టీసీకి మౌఖిక ఆదేశాలు!**

> 5



ఇల్లెందులో కౌన్సిలర్

### కిడ్నాప్!

అవిశ్వాస పరీక్ష వేళ అపహరించి, వదిలేసిన కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే కనకయ్య, అనుచరులపై కేసు నమోదు

ఉద్రిక్తత మధ్య మున్సిపల్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం

> 3


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 71 | 111 | 193 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 133 | 219 |

Conditions Apply

Issued in the interest of consumers


పోటీపరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే

### కోటి జరిమానా!

గరిష్ఠంగా పదేండ్ల జైలుశిక్ష కూడా..

సహకరించిన అధికారులపైనా చర్యలు

లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం బిల్లు > 7

హెచ్-4 వీసాదారులకు

### వర్క్ ఆథరైజేషన్ > 7

హెచ్1బీ హోల్డర్ల స్పౌజ్, పిల్లల ఉద్యోగానికి వీలుగా

త్వరలో బిల్లును ఆమోదించనున్న బైడెన్ సర్కార్

సెనెట్‌లో అంగీకారానికి వచ్చిన అధికార, విపక్షాలు

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే! > 7

ఎన్నికల వ్యవస్థను అపహాస్యం చేస్తే సహించబోం

చండీగఢ్ మేయర్ ఎన్నికల తీరుపై సుప్రీం ఆగ్రహం

ప్రిసైడింగ్ అధికారి చర్యను తప్పుబట్టిన ధర్మాసనం

బ్యాలెట్ ట్యాంపరింగ్ స్పష్టమవుతున్నదని వ్యాఖ్య

19న కోర్టుకు రావాలని ప్రిసైడింగ్ అధికారికి ఆదేశం

# రేషన్‌కార్డు ఉంటేనే.. గృహజ్యోతి!



*200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలుచేసే ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్‌ను చేపట్టాం. ఇందులో భాగంగా విద్యుత్తు వినియోగదారులకు విన్నపం ఏమనగా.. రేపటి నుంచి మీ ఇంటికి కరెంటు బిల్లు తీసేందుకు వచ్చే మీటర్ రీడర్‌కు మీ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు నంబర్లతోపాటు మొబైల్ నంబర్ చెప్పాలి. ఇందుకు వినియోగదారులు సహకరించాలని మనవి చేస్తున్నాం.*

*- విద్యుత్తు శాఖ పేరుతో వాట్సాప్‌లో వైరల్ అవుతున్న మెసేజ్*

- గ్రేటర్‌లో నేటినుంచే పథకానికి రిజిస్ట్రేషన్
- మీటర్ రీడింగ్‌తోపాటు లబ్ధిదారుల గుర్తింపు
- రేషన్‌కార్డు, ఆధార్, ఫోన్‌నంబర్ సేకరణ
- పథకం అమలుపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- ఎవరికి ఉచితమో తెలియక గందరగోళం

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గృహజ్యోతి పథకం అమలు కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందించేందుకు మంగళవారం నుంచి క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను గుర్తించే పనిని విద్యుత్తుశాఖ చేపట్టనున్నది. ప్రతి నెల మొదటి వారం పదిరోజులపాటు మీటర్ రీడింగ్ తీసే సిబ్బందితోనే లబ్ధిదారులను గుర్తించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి వచ్చి కరెంటు మీటర్ రీడింగ్ తీసే సిబ్బంది ఇంటి యజమానుల నుంచి రేషన్ కార్డు, ఆధార్ కార్డు నంబర్లతోపాటు మొబైల్ నంబర్ తీసుకొని రీడింగ్ కోసం తెచ్చిన హ్యాండ్ హెల్త్ మెషిన్‌లో ఎంటర్ చేయనున్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకల్లా దాని సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి, క్షేత్ర స్థాయిలో రీడింగ్ కోసం వెళ్లనున్నారు. రేషన్‌కార్డు ఉన్న వారికే గృహజ్యోతి పథకం వర్తింప జేసేలా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు చేపట్టింది. దక్షిణ తెలంగాణ > 5వ పేజీలో



### తెలంగాణ సర్కారు త్వరలోనే కూల్తది

**అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్**

**దేశవ్యాప్తంగా ఆ పార్టీ మాయమవడం ఖాయం**

**కాంగ్రెస్ దుష్టపాలనకు పెద్ద బాధిత రాష్ట్రం ఏపీ**

**వైఎస్సార్సీపీ నేత విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారమే లక్ష్యంగా అమలుచేయలేని హామీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని, > 3వ పేజీలో

- ఏడోసారి ఢిల్లీకి

> 6

### తెలంగాణ నుంచి పోటీ చేయండి

సోనియాగాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి

అగ్రనేతతో ఢిల్లీలో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ